సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

| సంపుటి : 02 | సంచిక : 28 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 09.05.2025 |
|---|---|---|---|---|



# వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు

- మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**ఖమ్మం, మన చౌరాస్తా :** ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని, ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9,065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండిరగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ.130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందన్నారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీవర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటులో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.



## చిన్నారులకు షేక్ హ్యాండ్..

జనగామలోని గణేశ్ వాడ ప్రాథమికోన్నత పాఠశాలలో యంగ్ ఇండియా వేసవి శిబిరాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ప్రాంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులకు ఇలా షేక్ హ్యాండ్ ఇస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News




# చదువుతో పాటు కళలూ కీలకం

- **వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు చదువుతో పాటు వివిధ కళల్లో కూడా రాణించేందుకు వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. యంగ్ ఇండియా వేసవి శిబిరాలను గురువారం గణేష్ వాడలోని ప్రాథమికోన్నత పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను, సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా రాష్ట్ర విద్యా శాఖ ప్రభుత్వ పాఠశాలల్లో 'యంగ్ ఇండియా వేసవి శిక్షణ' శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. ఈ రోజు నుంచి జిల్లాలో 72 ఉన్నత, 9 ప్రాథమికోన్నత పాఠశాలల్లో, 15 కేజీవీబీ ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా వివిధ అంశాల్లో శిక్షణనివ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, ఎంఈవో శకరంర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**జనగామ, మన చౌరాస్తా :** యువత మాదక ద్రవ్యాల మాయలో పడకుండా బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్తి అభియాన్ కింద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకం, నిర్మూలన మీద గ్రామ స్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, అటెండర్స్, మహిళా ఉద్యోగినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం కంచి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ ఎన్జీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అటెండర్లు, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమం లో డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, డీఆర్‌డీవో వసంత, డీపీవో స్వరూప, తిరుమల బ్యాంక్ చైర్మన్, కంచి వెల్ఫేర్ సొసైటీ పరమేశ్వరి శర్మ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# కేంద్రాలను పక్కాగా నిర్వహించాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ రూరల్, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా.. సజావుగా సాగాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ మండలం పెద్దపహాడ్, గోపరాజుపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తేమ శాతం వచ్చిన ధాన్యన్ని ఆలస్యం కాకుండా వెనువెంటనే తూకం వేయించి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని కేంద్రాల్లో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. డిమాండ్ కు అనుకూలంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.



# 'రుంజ' కథను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

**జనగామ, మన చౌరాస్తా :** ప్రాచీన కళారూపమైన రుంజ కళారూపాన్ని మరుగున పడకుండా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, ప్రజలు ఆదరించాలని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అభిప్రాయపడింది. జనగామ పట్టణంలోని గుండ్లగడ్డలో రుంజ కళాకారులు గురువారం కవి హృదయం సాహిత్యవేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి ఆధ్వర్యంలో రుంజ కథకులు రుంజ ప్రవీణ్, కమల్ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు జి.కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాల్లోని కళాసంపద ప్రపంచానికే గర్వకారణమని అన్నారు. ప్రాచీన కళారూపాల పరిరక్షణ కోసం ప్రజాప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అభినందన కల్చరల్ సొసైటీ వ్యవస్థాపకులు అయిలా సోమనర్సింహచారి మాట్లాడుతూ గొప్ప కళారూపం రుంజ కథ అని అన్నారు. ప్రభుత్వం ఈ కళారూపాన్ని యూనివర్సిటీ లో కళాకారుల శిక్షణ శిబిరాల జాబితాలో పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. కార్యక్రమంలో జెఎస్‌కె ట్యూన్స్ ఆదినేత, సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్ మాట్లాడుతూ సాంప్రదాయ కళారూపం రుంజ కథలో రూపం చెడకుండా సామాజిక అంశాలను జోడించి ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక బాధ్యులు లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా:** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను జనగామలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ చౌరాస్తాలో జిల్లా ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం అభి మాట్లాడుతూ పొన్నం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో కీలకంగా పని చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి రాష్ట్ర మంత్రిగా ప్రజలకి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. ఆయన జీవితంలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు లోకకుంట్ల ప్రవీణ్, దూడల సిద్దయ్య, బోరెల్లి సిద్దులు, మోర్తాల ప్రభాకర్, పిట్టల సతీష్, నోముల రాజేష్, జోగు అనిల్, రేవెల్లి శ్రీశైలం, కర్ర రాజశేఖర్, బండారు శ్రీనివాస్, వేముల మల్లేష్, జక్కుల వేణుమాధవ్, గుజ్జుల మధు, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నరేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు కార్తీక్, శ్రావణ్, గుణ, అభిషేక్, హరి, పండు, బీసీ సెల్ నాయకులు రాజశేఖర్, కృష్ణ, మణి పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** జూన్ లోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సుధా సుగాణాకర్ రాజుతో కలిసి ఆయన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల విషయంలో ఆలస్యం వహించొద్ధన్నారు. ప్రతి వారం వచ్చి పనులను పరిశీలిస్తానని పేర్కొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు



జనగామ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్య క్రమాలు సమాజానికి శాంతిని, సౌభాగ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.



# జనగామ కోర్టుకు పొన్నాల

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ఉద్యమ కేసులో భాగంగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య గురువారం జనగామ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం జనగామ గిర్నిగడ్డ ప్రాంతంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దుర్గమ్మ గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల సతీష్, జంగిటి అంజయ్య, గురువయ్య గౌడ్, ఎండి మాజీద్, సౌద మహేష్, యాట క్రాంతి కుమార్, రఘు ఠాగూర్, ఎండి ఆజమ్, మదురి రాజు ఉన్నారు.






# హన్మంతాపూర్ స్కూల్‌లో సమ్మర్ క్యాంప్

**నర్మెట, మన చౌరాస్తా :** నర్మెట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హన్మంతాపూర్‌లో గురువారం సమ్మర్ క్యాంపు ప్రారంభమైంది .ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామల కమల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 నుంచి 17 సంవత్సరాల వయసు గల గ్రామంలోని బాలబాలికలందరూ ఈ సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో నృత్యాలు, కథలు , డ్రాయింగ్, కరాటే, ఆటలు మొదలగు వాటిని నేర్చుకోవచ్చని, పిల్లలు ఎండలో తిరగకుండా ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి, కథలు చదవడానికి, చెప్పడానికి విద్యార్థులకు తోడ్పడుతాయని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి కరాటే, యోగ, ఇండోర్ గేమ్స్ వంటివి నేర్చుకోవాలని అన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు బి.శివరాం, గ్రామ కార్యదర్శి యాకూబ్, సి ఆర్ పి రవీందర్ లాల్, ఇన్‌స్ట్రక్టర్లు రవి, రజిత పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో అడ్మిషన్లు షురూ



**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు షురూ అయినట్టు ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు 2025-26 అకాడమిక్ కోసం మొదటి విడత ఉచిత అడ్మిషన్స్ ప్రారంభం అయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇటీవల పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్ కోసం ఉపయోగపడే కోర్సులు (జనరల్ విభాగంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ ఈసీ, బైపీసీ) ఒకేషనల్ విభాగంలోలో ఓఎ, ఏ అండ్ టీ, ఎంఎల్‌టీ, ఏఈటీ మరియు ఎంపీహెచ్‌డబ్ల్యూ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దూర ప్రాంత విద్యార్థుల కోసం బాల బాలికలకు వేర్వేరుగా ఉచిత కళాశాల అనుబంధ హాస్టల్ వసతి ఉందని, ఉచిత పాఠ్య పుస్తకాలను కళాశాల లైబ్రరీ నుంచి అందిస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉచిత స్కాలర్షిప్ అందించబడునని, మెరిట్ స్కాలర్షిప్, మలబారు స్కాలర్షిప్ అందిస్తూ, డిజిటల్ క్లాసుల ద్వారా బోధన కొనసాగుతుందని తెలిపారు.




# వృద్ధాశ్రమంలో అన్నదానం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామకు చెందిన బల్ల శకుంతల జ్ఞాపకార్థం భర్త బాల నరసింహులు, కొడుకు కోడలు బల్ల మోహన్, పావని పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ బీమ్ రాజ్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శకుంతల కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. నిరంతరం సేవే లక్ష్యంగా అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్న అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు, వెంగళ వరుణ్ సేవలను కొనియాడారు.




# వాహనదారులకు సీఐ కౌన్సిలింగ్

**చేర్యాల, మన చౌరాస్తా :** మద్యం సేవించి వాహనం నడిపిన 35 మంది వాహనదారులకు గురువారం చేర్యాల సిఐ ఎల్. శ్రీను ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్, చేర్యాల ప్రొబిషనర్ ఎస్ఐ సమత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇట్స్ న్యూ బిగినింగ్..

## సమంత ఆసక్తికర పోస్ట్

ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిరదనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

